

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,22 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## ట్రంప్ ట్రబుల్..
# కరుగుతున్న డాలర్ కలలు !

- హెచ్ 1బి వీసా కలవరం
- సెలవులకు వచ్చి అర్ధంతరంగా తిరుగు ప్రయాణం
- ఆంక్షలు కొత్త వారికే నంటూ తాజాగా క్లారిటీ
- అయినా కొత్త విద్యార్థులకు శాప నిర్ణయం




**ఏలూరు,సూర్యప్రతినిధి:**యువతరంపై డాలర్స్ కలలు. ఉన్నత విద్య దగ్గర నుంచి టెకీ లుగా ఏటా తమ ఆదాయం అంతున్నత స్థాయికి ఎదిగేందుకు ఎన్నో కలలు. తమ కుటుంబాల్లో కష్టం లేకుండా చూడాలనే తపన. అందుకే మిగిత దేశాలు కంటే అమెరికా వైపు యువత చూపు. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వేల సంఖ్య లో ఉన్నత చదువులు, సాఫ్టవేర్ కంపెని లలో ఇప్పటికే అమెరికా వెళ్లిన వారున్నారు. మరికొందరేమో అమెరికా వెళ్లేందుకు తహతహ లాడుతున్నారు. ఇలాంటి వారందిరిపై ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం పెను ప్రభావం చూపిస్తోంది.హెచ్ 1బి వీసా లపై విధించిన ఆంక్షలు అనేక మంది ఆశలపై నీళ్లు పోసినట్టుగా మారింది.

**-హెచ్ 1బి వీసా దారుల గందరగోళం -**

అమెరికాలో హెచ్ 1బి వీసాదారులు లై ఇకముందు కఠినంగా ఉండేలా ఆ దేశ అధ్యక్షులు ట్రంప్ తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. దీనితో ఇప్పటికే సెలవు ల్లో జిల్లాలకు వచ్చిన వారంతా ఆగమేఘాల మీద అమెరికా తిరుగు ప్రయాణం అయ్యారు. కొందరేమో తమ వారి అనారోగ్యం కారణం చేత వారికీ తగినంత వైద్యం చేయించాలని జిల్లాకు 15 రోజుల క్రితమే వచ్చినతాజాఆంక్షలుతో హడావిడిగా వెను తిరుగుత న్నారు. ఇప్పటికే అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలో తమ ఉద్యోగులు ను అప్రమత్తం చేశారు.గడువు లోపే అమెరికా చేరుకోవాలని వార్తమానం పంపాయి. ప్రత్యేకించి అమెజాన్‌తో

- తరువాయి 2లో..

## పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వంలో
# కోట్లాది వ్యయం

- 75 మందికి రూ.32 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
- జగన్ ప్రభుత్వంలో అందని వైద్య సాయం : మంత్రి 'నిమ్మల'





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వంలో పేదమధ్యతరగతి వర్గాలకు వైద్య సాయం అందలేదని నేడుకూటమి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు అందిస్తున్నామనిరాష్ట్ర జల వనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వం ను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని. జరిగిన మేలును పది మందికి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదవర్గాలకు వైద్యం కోసం ఖర్చుపెట్టిన సొమ్మును అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరిం చారన్నారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 75మందికి రూ.32 లక్షల చెక్కులను అందజేశారు.ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడుజగన్ ఐదేళ్లపాలనలో ముఖ్య మంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేని మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనేఏడాదికాలంలో 7కోట్లు13లక్షలు వరకు అందించమన్నారు.

- తరువాయి 2లో..

## నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

**భీమవరం,మేజర్‌న్యూస్:**ప్రజాసమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి1100నంబర్‌కుకాల్ చేయవచ్చు నన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ నెల 22న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం వీవవనెశీఝఎ. ఖజూ.స్ర్తశీజ.అఅ వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.



- తరువాయి 2లో..

## ఎంపి పురందేశ్వరికి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**రాజమండ్రి/ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** రాజమండ్రి పార్ల మెంట్ సభ్యులు పురందేశ్వరిని ఆమెకార్యాలయంలో ఆదివారం ఉదయం ద్వారకాతిరుమల ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తి కలిసిశ్రీస్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను అందించారు.స్వామివారి కల్యాణ మహోత్సవమునకు రావాలని ఆహ్వానించారు.ఈక్రమంలో ఏఈఓ రమణ రాజు,నగేష్, విజ్జురోతి శ్రీనివాస్ వున్నరు.



## హైకోర్టు జడ్జితో జిల్లా ఎస్పి మర్యాద పూర్వక భేటీ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కె సురేష్ రెడ్డి ఏలూరు పర్యటన నేపథ్యంలో రెవిన్యూ విశ్రాంతి భవనంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శ్రీదేవి,మొదటి అదనపు జిల్లాజడ్జి ఎం.రామకృష్ణంరాజు,2వ అదనపు జిల్లా జడ్జి ఇందిరా ప్రియదర్శిని, 5వ అదనపు జిల్లా జడ్జి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ,7వ అదనపు జిల్లా జడ్జి వై శ్రీనివాసరావు,8వ అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాసమూర్తి,ఫోక్సో స్పెషల్‌జడ్జ్‌కుమారి కె.వాణిశ్రీ,పర్మినెంట్ లోక్‌అదాలత్ చైర్పర్సన్ మేరీ గ్రేస్ కుమారి,జిల్లాలోని ఇతర న్యాయమూర్తులు ,తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**- మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థసేవలను 22వ తేదీ సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో 22వ తేదీ ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు .అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.inఫిర్యాదు



- తరువాయి 2లో..

# ఎపి మెగా డిఎస్సీ-2025 విజేతల విజయోత్సవ సభ





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ విద్యుత్ నగర్‌లో గల శ్యామ్ ఇనిస్టిట్యూట్ నందు, ఆంధ్రప్రదేశ్ మెగా డిఎస్సీ విజయోత్సవ సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ ఫలితాలలో స్టేట్ టాప్ ర్యాంకులు మరియు జిల్లా టాప్ ర్యాంక్‌లతో పాటు మొదటి ప్రయత్నంలోనే 712 పోస్టులు సాధించి శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రభంజనం సృష్టించింది.ఎపి సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా 260 మంది ఆఫ్‌లైన్ విధానంలో హాస్టల్ మరియు భోజన వసతితో శిక్షణ పొందారు. వారిలో 60 మంది ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా ఎంపికయ్యారు. అదేవిధంగా కాపు వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 651 మందికి గాను 54 మంది, కాకినాడ యం.పి. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 601 మందికి గాను 45 మంది మరియు బి.సి. వెల్ఫేర్ శాఖ ద్వారా ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 4820 మందికి గాను 246 మంది అభ్యర్థులు ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా ఎంపికయ్యారు.దీనిని పురస్కరించుకొని జరిగిన విజయోత్సవ సభలో ఉద్యోగాలు సాధించిన విజేతలను మరియు వారి తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది. ఈ సభలో విజేతలు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఇచ్చిన శిక్షణ మరియు టెస్ట్ సిరీస్ వల్లే ఈ విజయాలను సాధించడం జరిగిందని తమ హర్షాతిరేఖాలను వ్యక్తం చేసారు. ఈ విజయోత్సవ సభలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్.ఎల్.సి. పేరాబత్తుల రాజశేఖరం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిన కె.వి.వి. సత్యనారాయణ మరియు బెండపూడి ప్రసాద్ మాస్టర్ కూడా పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఉద్దేశించి వక్తలు ప్రసంగిస్తూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ద్వారా సామాజిక సేవ చేయాలని, భవిష్యత్ తరాలకు మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయులదే ముఖ్య పాత్ర అని, ఇంతమంది ఉద్యోగులను తయారు చేసిన శ్యామ్ ఇనిస్టిట్యూట్‌ను వారు ప్రశంసించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ ఛైర్మన్ గుంటూరి శ్యామ్ మాట్లాడుతూ మొదటి ప్రయత్నంలోనే 712 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి తమ జీవితాలలో స్థిరపడడం తమకు ఎంతో సంతృప్తిగా ఉందని తెలియజేశారు. ఈ విజయోత్సవ సభలో ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా నిర్వహించిన ఆధ్యాపక, ఆధ్యాపకేతర బృందానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వృధాగా నీరు పోతున్న పట్టించుకోరా ?





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డి గూడెం మున్సిపాలిటీ పరిధిలోని సాయి బాలాజీ టౌన్ షిప్ దగ్గర గల పెదరామా లయం వద్ద గత 2 నెలలుగా వాటర్ సప్లై పంపు నుండి త్రాగునీరు వృధాగా పోతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆప్రాంతప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా అశ్వరావుపేట రోడ్డులో కాలేజీ రోడ్డులో వాటర్ కనెక్షన్ పైపుధ్వంశమైన సరిచేయలేదని ఆప్రాంతం వారు ఆరోపి స్తున్నారు. ఈనీటి వృధాను వెంటనే అరికట్టా లని ప్రజలు కోరుతున్నారు. మునిసిపల్ అధికారుల వివరణ కోసం మేజర్‌న్యూస్ ప్రతినిధి ప్రయత్నించినా వారు అందుబాటులో లేరు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

నమోదు,ఫిర్యాదులస్థితితదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.

ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయా నుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ర్యాలీ రాజశేఖర్, తాళాబత్తుల మురళి ఆధ్వర్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కలిసి విశ్వబ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణకారులకు, వడ్రంగి, కంచర, శిల్ప, కమ్మర పనివారలకు 10 సెంట్లు ప్రభుత్వ స్థలం కేటాయించి, జీవో నెంబర్ 85 ని పునరుద్ధరించాలని కోరారు. అలాగే ఇండస్ట్రీస్ కారిడార్ ఏర్పాటు చేయాలని, వడ్రంగి పనివారికి పివిసి డోర్స్ అల్యూమినియం డోర్స్ మిషనరీ, స్వర్ణకారులకి త్రీడీ కాస్టింగ్ మిషన్స్, వాల్స్ మిషన్స్, కంచర పని వారికి దేవస్థానంలో, కమ్మర పనివారికి సీఎన్సీ మిషన్స్, శిల్పి పని వారికి రాయితీ మీద రుణాలు ఇప్పించి ఆధునిక మిషనరీ ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. విశ్వ బ్రాహ్మణుల సమస్యలు విని తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ర్యాలీ రాజశేఖర్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ బ్రహ్మశ్రీ దార్ల పాపయ్య చార్యులు, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బ్రహ్మశ్రీ తాళాబత్తుల అప్పలాచార్యులు, గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ నల్లమాటి నాగబాబు, బ్రహ్మశ్రీ వీరమల్ల సందీప్, బ్రహ్మశ్రీ తాళాబత్తుల మురళి, అధికార ప్రతినిధి బ్రహ్మశ్రీ గానాల సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ కొచ్చర్ల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ కోటిపల్లి కృష్ణమాచార్యులు, కోశాధికారి బ్రహ్మశ్రీ కోసనా భీమశంకర్, ప్రచార కార్యదర్శి బ్రహ్మశ్రీ ఒంపోలు పోలరాజు, బ్రహ్మశ్రీ విన్నకోట రాధాకృష్ణ, బ్రహ్మశ్రీ కొమోజు హరీష్, బ్రహ్మశ్రీ ఏఈ గవరచార్యులు అలియాస్ పోజు సాంబమూర్తి, బ్రహ్మశ్రీ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ ట్రబుల్.. కరుగుతున్న డాలర్ కలలు !

మొదటిపేజి తరువాయి

పాటు పేరొందిన సాఫ్ట్ వేర్ కంపెనీ లు ఇదే తరహా సం కేతాలు ఇచ్చాయి. వాస్తవానికి ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో దాదాపు 11 వేల మందికి పైగా అమెరికాలో వివిధ కంపెనీ లలోపనిచేస్తున్నారు. ఏటా అమెరికా వెళ్లే వారి సంఖ్య వందల నుంచి వే లలోకి చేరింది. హెచ్ 1బి వీసా కలిగిన వారంతా అమెరికా తిరుగు ప్రయాణంకు ముప్పు తిప్పలు పడ్డారు. విమాన చార్జీలు ఒక్కసారిగా పెరిగిన రాత్రితో రెట్టింపు అయ్యా యి. ఉభయ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలోనే వెనక్కి వెళ్లారు. ఒక్కసారిగా ట్రంపు తీసుకొన్నా నిర్ణయం పై ప్రవాసంధ్రుల కుటుంబాలలో తీవ్ర కలవరం రేపింది.దీనికి తోడుఅమెరికా బైట ఉన్నవారంతా ఆదివారం నాటికీ అగ్రరాజ్యంకు చేరుకో వాలని లేకుంటే దాదాపు లక్షడాలర్లు (88 లక్షలు)చెల్లించాలని పేర్కొనడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**– పాతవారు కాదు కొత్త వారికే –**

ఇప్పటికే హెచ్ 1బి వీసా కలిగి ఉండి అమెరికా బైట ఉన్న వారికీ కూడా కొత్త నిభందన వర్తించదని అమెరికా వర్గాలు తాజా గా ప్రకటించాయి.కొంతలో కొంత ఊపిరి పీల్చు కొన్నాం. తొలుత చాలా బేదె రిపోయాం. తాజా క్లారిటీతో హమ్మయ్య అనుకుంటున్నాం..అనిఅమెరికా నుంచి సెలవు మీద వచ్చిన వెంకట రంగారావు చెప్పారు.ఇప్పటికే అమెరికాలో ఉన్నత చదువులకు వస్తున్న వారి సంఖ్య గడచిన పదేళ్లు గా మూడింతలు పెరిగింది. దీనితోడు అమెజాన్‌లో ఏటా జాబ్‌లు పొందుతున్న వారి సంఖ్య గణనీయం గా పెరిగింది.

**– ఇక కొత్త కష్టాలు –**

ట్రంప్ తీసుకున్న హెచ్ 1బి వీసాల నిర్ణయం ఇకముందు పెను ప్రభావం చూపటం ఖాయమనే వాదన ఉంది. భవిష్యత్ లో వీసా పొందాలంటే కోటి వరకు ఫీజు చెలించాలి. డాలర్ విలువ మారిన దానిని బట్టి క్రమేపిపెరిగే అవకాశం. ప్రస్తుతం లక్ష డాలర్‌ల విలువ 88 లక్షలుగా ఉంది.

ఇదిలా ఉండగా ప్రస్తుతం ఉన్నత విద్య నిమిత్తం అమెరికా వెళ్లిన విద్యార్థుల ల్లో ఆందోళన నెలకొంది. హెచ్ 1బి వీసా ఫీజులను లక్ష డాలర్లకు పెంచడ ంతో తమకు ఇక ఉద్యోగం వస్తుందా, రాదా అనే మీమాంసలో ఉన్నారు అయితే 1వీసా పై వెళ్లిన విద్యార్థులు చదువు పూర్తి అయినా వెంటనే ఉద్యోగం వస్తే 12 నెలల పాటు అక్కడే ఉండొ చ్చు.మరో 24 నెలల పాటు ఓపిటి ఎక్స్‌టెన్షన్‌కి వీలుంటుంది. ఏమైనా తరచూ మారుతున్న పరిణామాలు మాత్రం ప్రవాస భారతీయులకు ఒకింత అగ్ని పరీక్ష పెడుతున్నాయి.

## పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వంలో కోట్లాది వ్యయం

మొదటిపేజి తరువాయి

వారం వారమే కాదు నాలుగైదు రోజుల్లోనూ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు.లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు ఫోటోలు ఇంట్లో పెట్టుకుని ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లడంతో పాటు 14లక్షల కోట్లు అప్పుపెట్టి ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం చేశాడన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సమర్థతతో సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు అందిస్తున్నారన్నారు.

రాష్ట్ర రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయి అన్నారు.రాష్ట్రంలో టిడిపిజనసేన బిజెపి కలయిక అన్ని వర్గాల ప్రజలకు మేలైన పాలన అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,కూటమి నాయకులు పెన్మెట్టి బాబు,జీవి,మహమ్మద్ జానీ, పీతల శ్రీనివాస్ ,బోణం నాని,పాలవలస తులసిరావు, కొల్లి కొండ ప్రసాద్,తుల రామలింగేశ్వరరావు, రియా, బిట్రా లక్ష్మీనారాయణ, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ , మండేల రాంప్రసాద్ తదితరులు మాట్లాడారు.

## నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా 5వ సారి ఎస్ఎంఆర్






**ఏలూరు,మేజర్ న్యూస్ :** ది ఏలూరు అవుట్ డోర్ ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా 5వ సారి ఏకగ్రీవంగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక పవర్ పేట ఐఎంఏ హాల్లో జరిగింది. ఏలూరు అవుట్ డోర్ ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా ఎస్ ఎం ఆర్ పెదబాబు,అధ్యక్షులుగా వై.రంగారావు, సెక్రటరీగా వెంకట్, ట్రెజరర్గా బి.అప్పారావు ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా జరిగిన సభలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుగుణంగా ఫోటో,వీడియో గ్రాఫర్స్ మారవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు, అయితే మొబైల్ ఫోన్స్ వచ్చాక ఫోటో,వీడియో గ్రాఫర్స్ వృత్తి దెబ్బతింది అన్నారు.

ప్రభుత్వ పరంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్‌కు అందవలసిన సహకారాన్ని పూర్తిగా అందే వరకు తను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబును మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు

# మద్దిలో హనుమద్ హోమం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం హనుమద్ హోమం ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ హనుమద్ హోమ కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఈ హనుమద్ హోమాన్ని ప్రతి ఆదివారం భక్తులకు అర్జిత సేవగా దేవస్థానం వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణ ఆలయ పర్యవేక్షకులు బి.రాజ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిందని ఆలయ సహాయక కమిషనర్ ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న సమారాధన



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వామివారి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం సందర్భంగా పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వాములకు,భవానీల కు,భక్తులకు మహాగణపతి పీఠం స్వాములు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి గంగు జగన్మోహన్ రెడ్డి,కోశాధికారి కోనా పార్వతి (గురు స్వామి), గుంట్ల వెంకటేశ్వరరావు,నెక్కలపూడి సూర్యచంద్రరావు,బాకీ శ్రీనివాస్ రెడ్డి ,భక్తులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు మద్దుల సుబ్రహ్మణ్యం దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రములను అందజేశారని అయ్యప్ప ఛారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బాబ్జి కుమారునికి నాయకర్ నివాళులు



**పాలకొల్లు/నర్సాపురం,మేజర్ న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి.హెచ్.సత్యనారాయణ మూర్తి (బాబ్జి) ఏకైక కుమారుడు డాక్టర్ సి.హెచ్.అంజన్ శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆదివారం ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అంజన్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను, డాక్టర్ బాబ్జిని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## సేవా పక్షోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరం



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** మండలంలోని తిమ్మిరెడ్డి పల్లి గ్రామంలో సేవా పక్షోత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ వైద్య శిబిరం ప్రారంభించారు.అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటడం నాటారు. ఈ కార్యక్రమంలో సేవ పక్షోత్సవాల మండల కన్వీనర్ గంగవల్లి శ్యామ్ శేఖర్,కో –కన్వీనర్లు సయ్యద్ మీర్ జాఫర్ అలీ, అనిల్ బొంకూరి మండల ప్రెసిడెంట్ తాడిపత్రి శ్రీనివాసరావు,టౌన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి విజయ కుమారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సింగం కృష్ణ ప్రసాద్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుతోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు,వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకుని టిట్కో గృహాలు క్రీస్తు సంఘం చర్చి వద్ద స్థానిక సంఘ సభ్యులైన దివ్యాంగు లకు, వృద్ధులకు నిత్యవసర సరుకులు బ్రదర్ రొక్కాల నాగ బుజ్జి ఆధ్వర్యంలో అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈత కోట తాతాజీ మాట్లాడుతూ భారతదేశ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు.బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యా ప్తంగా నరేంద్ర మోడీ చేస్తున్న పనులను అభినందిస్తు న్నారని, ప్రపంచ వ్యాప్తంగా మోడీ పుట్టిన రోజులు నిర్వహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం కార్యకర్తలు అందరూ నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఐక్యంగా ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోట రాంబాబు, కంచుమర్తి నాగేశ్వరరావు, రామగాని సత్యనారాయణ, గణేష్, సింగం జగన్, నాగేశ్వరరావు, నారాయణ, గరగ ప్రసాదు, రాజా, అంజి పాల్గొన్నారు.

# 79 మందికి సిఎం సహాయ నిధి రూ.35,88,576 చెక్కులు పంపిణీ



**పోడూరు,మేజర్ న్యూస్ :** ఆచంట నియోజ కవర్గంలో దారిద్ర్య రేఖ దిగువనున్న పేద వర్గాలకు సంబం ధించి అనారోగ్య ంతో బాధపడుతూ చికిత్స పొందిన 79 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ.35,88, 576నగదు విలువ గల చెక్కులను కొమ్ముచిక్కాల ఆఫీసు కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి కూటమి మండల, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ రావూరిని సత్కరించిన టిడిపి నేతలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** నల్లజర్ల సొసైటీ చైర్మన్ రావూరి రమణ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరై ఆయనకు శ్రీ స్వామివారి ప్రసాదాలను అందించి దృశ్యాలువాను కప్పి శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించి సత్కరించారు.ఈ క్రమంలో ద్వారకాతిరుమల టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళరావు, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ ఉన్నారు.

# ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన



ఏలూరు,మేజర్‌న్యూస్ : దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు చాటపర్రు పి.హెచ్.సి.సెంటర్ నందు ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం అవగాహన నిర్వహంచారు.ఈసందర్భంగా డా.కే.ప్రదీప్ చంద్ర మాట్లడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న జరుపుకునే ప్రపంచ అల్జైమర్స్ దినోత్సవం సందర్భంగా, ఈ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించామన్నారు.65 సంవత్సరాలు పైబడిన వారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం, జన్యుపరమైన కారణాలు: కుటుంబంలో ఎవరికైనా ఈ వ్యాధి ఉంటే, ఇతరులకు వచ్చే అవకాశం,జీవనశైలిని అధిక బరువు,ఊబకాయం,అధిక రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు అల్జీమర్స్ ప్రమాదాన్ని పెంచుతాయని వివరిచారు. అనంతరం సంస్థ కో–ఆర్డినేటర్ డి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆల్జైమర్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దానిపై సరైన అవగాహన లేకపోవడం ఆందోళన కు కారమని ,ఈ వ్యాధితో బాధపడే వారికి,వారి కుటుంబ సభ్యులకు మానసిక, శారీరక మద్దతు చాలా అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పి. ఎహ్.సి. సిబ్బంది,డి.డి.ఆర్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

# దాకారపు కృష్ణను సత్కరించిన జడ్పిటిసి పోల్నాటి బాబ్జి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: పరస్పర సహకారంతో కె 9 కాపు సంక్షేమ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని జంగారెడ్డిగూడెం జడ్పిటిసి పోల్నాటి బాబ్జి సూచించారు.కె 9 గౌరవ అధ్యక్షులు దాకారపు కృష్ణ రాజ్ న్యూస్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న నేపథ్యంలో పలువురు కాపు ప్రముఖులు కృష్ణకు అభినందన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దాకారపు కృష్ణకు చెందిన ఆడిట్ కార్యాలయంలో ఆదివారం కె9 అధ్యక్షులు తొమ్మిదేళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జడ్పిటిసి పోల్నాటి బాబ్జి పాల్గొన్నారు. కార్యదర్శి శీలం కృష్ణంరాజు సమావేశాన్ని నిర్వహించారు. జడ్పిటిసి బాబ్జీ మాట్లాడుతూ దాకారపు కృష్ణ కరోనా సమయంలో చేసిన సేవ కార్యక్రమాలను వివరించారు. తపస్ విద్యాసంస్థను ఏర్పాటు చేసి వ్యాపారవేత్తగా అభివృద్ధి చెందారన్నారు. అందుకే రాజ్ న్యూస్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపిక చేసిందని కొనియాడారు.పలువురు మెట్ట ప్రాంత ప్రముఖులు దాకారపు కృష్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవీకే తాతారావు,బుద్దాల సత్య నారాయణ,ఏలికె వరప్రసాద్, లక్కవరం చినముసుబు, మెట్టపల్లి విజయ్, దాకారపు ప్రసాద్, మధ్యాహ్నపు కిషోర్, తొమ్మిదేళ్ళ దుర్గాప్రసాద్, దాకారపు నరసింహమూర్తి,మానికె సత్య నారాయణ,కేవస్ శంకరరావు, న్యాయవాది ఉద్దండం ఏసుబాబు,బాదరాల నరేష్,పారేపల్లి పవన్, తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీత దాకారపు కృష్ణ మాట్లాడుతూ కె 9 కాపు సంక్షేమ సంఘం ద్వారా మరిన్ని పరోపకారమైన సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

# సమాజ ప్రగతికి,సామాజిక చైతన్యానికి స్ఫూర్తి ఎన్ఎస్ఎస్

– విశిష్ట సేవలందిస్తున్న 15 మందిని సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు




భీమవరం,మేజర్ న్యూస్ : సమాజ ప్రగతికి సామాజిక చైతన్యానికి స్ఫూర్తి జాతీయ సేవా పథకమని (ఎన్ఎస్ఎస్) అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 15 మందిని ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. 1969లో మహాత్మాగాంధీ స్ఫూర్తితో విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందించాలనే సంకల్పంతో ఎన్ఎస్ఎస్ ఏర్పడిందని, మన పట్టణంలో అన్ని కళాశాలలో ఎన్ఎస్ఎస్ చేస్తున్న సేవలు అద్వితీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కళా, క్రీడా, ఆధ్యాత్మిక సాహిత్య తదితర రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 15 మందిని అభినందించి సత్కరించామన్నారు. ఈనెల 23న జాతీయ సమైక్యత ర్యాలీ, 24న 26 మంది ఎన్ఎస్ఎస్ ఆఫీసర్కు సత్కారాలు జరుగుతాయన్నారు. డిఎన్నార్, కెజీఆర్ఎల్, సిఎస్ఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 12న పాలకొల్లులో యాదవుల గర్జన



పాలకొల్లు,మేజర్న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న యాదవుల హక్కులసాధనకోసం అక్టోబర్ 12న యాదవుల గర్జన నిర్వహిస్తున్నట్టు ముద్దాద గణేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈగర్జన కార్యక్రమంలో ముద్దాద గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరుగుతుం దని,ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు గోలగాని సత్యనారాయణ.

రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్ కొలుసు పార్థసారథి.పల్లా శ్రీనివాసరావు, గంగుల అంజలి యాదవ్... తదితరులు పాల్గొంటారని ఈ కార్యక్రమనీ యాదవ సోదరా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలి అని తెలియజేశారు.

# త్వరలో జంగారెడ్డిగూడెం గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి

– పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ వెల్లడి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: అతి కొద్ది రోజుల్లోనే జంగారెడ్డిగూడెం పట్టణం గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందుతుందని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు. పట్టణ టిడిపి కార్యాలయం లో జరిగిన సమావేశంలో వార్డు స్థాయిలో సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పలు వార్డు అధ్యక్ష,కార్యదర్శులు, బూత్ ఇంచార్జులతో ముఖాముఖి సమావేశం జరిగింది. పలు వార్డు సభ్యులు వార్డుల్లో ఉన్న సమస్యలు రోడ్లు,డ్రైనేజీ,పారిశుద్ధ్యం,వీధిలైట్లు మంచినీటి సమస్యలు ఇలా పలు సమస్యలను అధ్యక్షులు కిషోర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పట్టణంలో వీధిలైట్లు చాలా వరకు కొత్త లైట్లు వేయించడం జరిగిందన్నారు. ఇంకా కొన్ని వార్డుల్లో కొత్త లైట్లు తెప్పించాలని మున్సిపల్ కమిషనర్తో మాట్లాడామని తెలిపారు. రోడ్డు పరిస్థితుల పై ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లామని వర్షాకాలం కావడంతో పనులు ఆలస్యం అవుతున్నాయని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభ మవుతాయన్నారు. వారంలో ఒకరోజు పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించాల ని, ప్రతి బుధవారం పట్టణ కార్యాలయంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజల నుండి సమస్యలను, అర్జీలను తీసుకొని సంబంధిత అధికారులతో పరిష్కరిస్తారని తెలిపారు.కష్టపడిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు వర్తిస్తాయన్నారు. పొత్తులో భాగంగా జనసేన,బీజేపీ మిత్రపక్షాలను కలుపుకొని సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు : విప్ నాయకర్



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండ లంలోని తూర్పుతాళ్ళు పంచాయతీ చామకూరి మెరకలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు ఆది వారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిం చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మౌలిక వసతుల పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, వలవల నాని, మైల వసంతరావు, బందెల రవీంద్ర, వాతడి కనకరాజు,పోలిశెట్టి నళిని, దేశీనీడి గంగాధర్, బళ్ల హనుమంతు, రావూరి సురేష్, పులపర్తి సత్యనారాయణ, పులపర్తి వంశీ, పులపర్తి రాంబాబు, వలవల మురళి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి సర్కిల్ పరిధిలో 144 సెక్షన్



జీలుగుమిల్లి,మేజర్న్యూస్ : జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, టి.నర్సాపురం మండలాల్లో శాంతి భద్రతలను కాపాడదానికై ఈ నెల 30వ తేదీ వరకు 144 సెక్షన్, పోలీస్ యాక్షన్ అమల్లో ఉంటుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కాలంలో అనవసర మైన గుంపులుగా కూడదం, ప్రజా శాంతి భంగం కలిగించే సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి కఠినంగా నిషేధించబడతాయని తెలిపారు. సెప్టెంబర్ 30 వరకు పోలీసులు చేపట్టే చర్యలు గుంపులుగా కూడకూడదు ప్రజా శాంతికి భంగం కలిగించకూడదు ఎవరైనా ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగతంగా జరిగిన గొడవలను పెద్ద గొడవలుగా పబ్లిసిటీ ఇచ్చి,ఆ గొడవను పెద్దసంఘటనగా చూపించడంగాని, వీడియోలు,ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంగాని, పంచు కోవడం గాని చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## గిరిజనుల నోరునొక్కేందుకే పోలీస్ ఆంక్షలు : సిపిఎం విమర్శ

ఏలూరు,మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంత గిరిజనుల, ప్రజల నోరునొక్కేందుకే పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఈమేరకు ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీలుగుమిల్లి మండలం వంకావారి గూడెంలో పెదుతున్న ఆయుధ డిపోను అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ఆర్అండ్ ఆర్లో ఎల్టిఆర్ భూములు పెట్టవద్దని గిరిజనులు కోరుకుంటున్నారని, టి.నర్సాపురంలో ఎర్రకాలువ మిగులు భూములను దళితులు, పేదలు సాగుకోసం అడుగుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈవిషయాల్లో గిరిజనులకు, దళితులకు, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తూ, భూస్వాములకు, గిరిజనేతరులకు కొమ్ము కాస్తుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే గిరిజనులను, దళితులను, పేదలను అణిచివేయడానికి, వారు పోరాటాలు, ఆందోళనలు చేయకుండా పోలీసులు శాంతిభద్రతల పేరుతో 144 సెక్షన్ 30 సెక్షన్ జారీ చేయడం అన్యాయం అన్నారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతమైన జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం,టీ నర్సాపురం ప్రాంతాల్లో శాంతి భద్రతలకు వచ్చిన విఘాతం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఈప్రాంతాల్లో శాంతిభద్రతలు కాపాడ్డానికి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంది కాబట్టి ఎటువంటి సమావేశాలు, ర్యాలీలు, గుంపులుగా కూడుకొని కార్యక్రమాలు నిర్వహించడం చేయరాదని పోలీసులు చెప్పడం కేవలం అణిచివేత చర్యలు గానే భావిస్తున్నామని ఆరోపించారు. ఈ విధంగా ప్రజల నోళ్లు నొక్కే ఇలాంటి ప్రకటనలు పోలీసులు చేయడం తగదని రవి అన్నారు.

# ఆర్యవైశ్యులు మరింత అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : గత 58 సంవత్సరాలు గా వాసవి మాత ఆలయంలో సొంత ఇంటిలో కార్యక్రమం మాదిరిగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఎటువంటి సమస్యలు వచ్చినప్పటికీ వాటిని ఎదుర్కొంటూ అందరూ కలిసికట్టుగా సమాజానికి, అందరికీ సేవ చేస్తున్నారని ఆర్యవైశ్యులందరూ ఉన్నత స్థితిలో ఉండాలని కోరుకుం టున్నానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 58వ శ్రీ దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు ను ఆహ్వానించడానికి ఆదివారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోర్లేపర రాము, కార్యదర్శి నున్న సుందర్రావు, కోశాధికారి భోగవల్లి రమేష్ మొత్తం కమిటీ చైర్మన్ వబిలిశెట్టి నటరాజ్, రథోత్సవ కమిటీ చైర్మన్ నారాయణ రాంబాబు డైరెక్టర్లు ముఖ్య నాయకులు వెళ్లిన సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్యవైశ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారూ, పెనుగొండ వాసవి మాత అమ్మవారి దేవాలయాలు మాదిరిగా తాడేపల్లిగూడెం వాసవి మాత ఆలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

వాసవి పెయింట్స్ పెనుగొండ శ్రీనివాస్, ఎం కె రవి, సూరిబాబు, హనుమంతు,మల్లికార్జున్ రావు,గుప్తా ,గోపాలం, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే విరాళం అందించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆర్యవైశ్య సంఘ సభ్యులు శాసనసభ్యులు శాలువాతో సత్కరించారు.

# మురుగు నీటిలోనే జీవనం - అంటువ్యాధులతోనే సహవాసం



మండవల్లి/కైకలూరు,మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైరస్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉంటే చాలు అనుకుంటుంటే ఆ కాలనీవాసులు మాత్రం 365 రోజులు మురుగు నీరు, అంటువ్యాధులతో సహజీవనం చేస్తున్నారు. మండవల్లి మండలంలో నీ ఉనికిలి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ సి కాలనీలో ఈ దుర్భర పరిస్థితి నెలకొంది. అభివృద్ధిలో మేటిగా చెప్పుకునే ఉనికిలిలో ఇలాంటి దయనీయ పరిస్థితి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిత్యం ఇళ్ళ ముందు నుంచి పొంగుతున్న డ్రైనేజీ నీరు ఆ కాలనీవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కాలనీ ఏర్పడి ఏళ్ళు పూర్తయినా ప్రారంభం నాడు ఏర్పాటు చేసిన డ్రైనేజీ లైన్లు, రహదారులతోనే కాలం వెళ్లదీస్తున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో పెరగాల్సిన చిన్నారుల బాల్యం. మురుగు నీరు, అంటు వ్యాధుల మధ్య నలిగిపోవాల్సిందేనా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై పంచాయితీ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి నీ శాశ్వతంగా రాకుండా చేయాలని ఎస్ సి గ్రామస్తులు కోరుతున్నారు.

# అవార్డు గ్రహీతలకు ఆర్‌సిఎం చర్చిలో సత్కారం



ఏలూరు,మేజర్ న్యూస్ : వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ఆదివారం స్థానిక జేవియర్ నగర్ లోని అమలోద్భవి చర్చిలో ప్యారిస్ ప్రీస్ట్ రెవ. ఫాదర్ ఇంజమాల మైఖల్ ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తేరా, ప్రసాద్, ఐదు సార్లు ఇంజనీరింగ్ శాఖలో అవార్డు అందుకున్న దోమా జయరాజు, స్పందన, పోలిమెట్ల ప్రేమాన్విత, ప్రభావతి తదితరులకు పూలదండలు, శాలువాలతో ఫాదర్ మైఖల్ చర్చి కౌన్సిలర్లు,పెద్దలు, సంఘస్తుల సమక్షంలో వారిని సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తనకు ప్రభుత్వం ఇచ్చిన 20వేల ప్రోత్సాహక బహుమతిని 5 వేల చొప్పున 4చర్చిలకు అందజేశారని ఫాదర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మదిరి నిర్మల,జేవియర్ మాస్టర్, డి.అబ్రహం మాస్టర్, జక్కుల బెనర్జీ,ఎస్. థామస్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం



మండవల్లి/కైకలూరు,మేజర్‌న్యూస్ : మండవల్లి మండలంలోని గన్నవరం గ్రామంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సలహాదారులు ,ఉమ్మడి కృష్ణాజిల్లా కేరీర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ సూదాబత్తుల విజయకుమార్ ,మండవల్లి మండల అధ్యక్షులు కూనపరెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో జీవనోపాధి కోల్పోయిన కూనపరెడ్డి పాండురంగ అనే నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు ,7 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. గత నెలలో గ్రామానికి చెందిన కూనపురెడ్డి పాండురంగ( తండ్రి) లక్ష్మయ్య అనే వ్యక్తి ముఠా కూలి పనుల నిమిత్తం సింగరాయపాలెం గ్రోవెల్ కంపెనీకి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో కానుకొల్లు గ్రామం వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో అతని చేతి మణికట్టు విరగగా శస్త్ర చికిత్సలు చేశారు.

కాగా జీవనోపాధి కోల్పోయి కుటుంబ పోషణ ఇబ్బందికర పరిస్థితులు మధ్య కొనసాగుతున్న నేపథ్యంలో ఆ కుటుంబానికి మండవల్లి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున నిత్యావసర సరుకులు,5 వేల రూపాయలు,గ్రామస్తులు గాది వెంకటేశ్వర రావు ఆ కుటుంబానికి రెండు వేల రూపాయల కలిపి 7 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండవల్లి శాఖ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి కిన్నిబాబు,తలపంటి ప్రసన్నాంజనేయులు, విసీ అవగాహన సభ్యులు గంజాల శ్రీనివాసరావు, గ్రామస్తులు గాది వెంకటేశ్వరరావు,యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, వడ్లని సాయికుమార్, కొల్లా నాగరాజు, వరద గంటయ్య, గుబిలి మోహన్, గుబిలి వంశీకృష్ణ, కోట శ్రీధర్ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ముచ్చర్ల కొండమ్మ,అంగన్వాడి 2 సెంటర్ కార్యకర్త సిహెచ్ నాగమల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పంపిణీ చేసిన విప్ నాయకర్



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని రుస్తుం బాధ, వైయస్ పాలెం, లిఖితపూడి, నవరసాపురం తదితర గ్రామాల్లో ఆదివారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రూ 11,35,345 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు ఈ-పోస్‌ల పంపిణీ



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాలకు చెందిన రేషన్ దుకాణాల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ పోస్ యంత్రాలను స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో సివిల్ సప్లై అధికారులు సమక్షంలో అందజేశారు. జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, టి.నర్సాపురం, కొయ్యలగూడెం,పోలవరం, బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి,వేలేరుపాడు,కుక్కునూరు మండలాల్లోని 272 రేషన్ దుకాణాలకు నూతన ఈ పోస్ యంత్రాలను అందజేశారు. 2015లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో నూతన సాంకేతికతో ఈ పోస్ యంత్రాలను రేషన్ డీలర్లకు అందజేశారు.10 సంవత్సరాల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలో నూతన సాంకేతికతో ఈ పోస్ యంత్రాలను పంపిణీ చేయడం విశేషం. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది రేషన్ డీలర్ల ద్వారా నూతన స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని సివిల్ సప్లై డీటీలు జి.వెంకటేశ్వరరావు, రామారావు, వెంకటరమణ,శేషగిరి, సిఎస్ఆర్ఐ పద్మావతి,రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రెసిడెంట్ పఠాన్ అన్వర్ బాషా,ఆయా మండలాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కవితా పితామహులు గురజాడకు ఘన నివాళులు



ఏలూరు,మేజర్‌న్యూస్ : స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం మహాకవి, గొప్పరచయిత, సంఘసంస్కర్త, సాహితీకారుడు,అభ్యుదయ కవితా పితామహులు గురజాడ అప్పారావు 163 వ" జయంతి ఘనంగా నిర్వహించి నట్లు డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా గురజాడఅప్పారావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు గిడుగు రామ్మూర్తితో కలసి తెలుగు వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "కన్యాశుల్కం' నాటకాన్ని 1890 వసంవత్సరంలో పూర్తి వాడుక భాషలోరచించారు.1892లోనాటకపుతొలి ప్రదర్శన జరిగింది. ఇప్పుడు మనకు దొరుకుతున్న'కన్యాశుల్కం'2వ కూర్పును 1909వ సంవత్సరంలోరచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

# కళా రంగానికి ఆలపాటి అందించిన కృషి ఘనమైనది






**ఏలూరు,మేజర్ న్యూస్ :** అంబికా సంస్థలు హిందూ యువజన సంఘం వైఎంహెచ్ఏ సంయుక్త ఆధ్వర్యంలో అంబికా సంస్థల వ్యవస్థాపకులు దివ్యశ్రీ ఆలపాటి రామచంద్రరావు శతజయంతి ఉత్సవములు (1926–2025) సందర్భంగా స్థానిక వై ఎం హెచ్ ఏ హాలులో నిర్వహిస్తున్న ఆలపాటి రామచంద్రరావు సాహిత్య సంగీత మహోత్సవాలలో భాగంగా రెండో రోజు ఆదివారం సంగీత సమ్మేళనం ప్రేక్షకులను అలరించింది దేశ ప్రధాని నరేంద్ర మోడీ,మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ,ఎందరో ప్రముఖులచే ప్రశంసలు,సత్కారాలు పొందిన నాసికాగ్ర నాగభూషణ సాయి హేమంత్ కృష్ణ బృందం,చెన్నై వారిచే 'నాసికా వేణునాదం' అద్భుతమైన కార్యక్రమం రసవత్తరంగా కొనసాగి నగరవాసులను ఆకట్టుకుంది. అనంతరం స్థానిక సంగీత కళాకారులచే డాక్టర్ గుడిపాటి లలితా శర్మ నిర్వహణలో ఏర్పాటుచేసిన హేలాపురి సంగీత సౌరభంలో సంగీత కళాకారులు డాక్టర్ టి.శుభ,డి. శైలజ,పి.సావిత్రి,కుమారి ఎ.పార్వతీ రామచంద్రన్, వి రేవతీ రామ్ కుమార్,వి.మనస్విని,ఎం.భామామణి, ఎం.శ్రీవల్లి లు ఆలపించిన శాస్త్రీయ గీతాలు శ్రోతలను ఆద్యంతం అలరించాయి ఈ సంగీత ఉత్సవానికి వాయిద్య సహకారంతతో వి.శివప్రసాద్, సిహెచ్. నారాయణన్,సాయిగణేష్ సిహెచ్.కళ్యాణ్,డి.గంగాభవాని,వనమాలి, విజయవాడ వారలు సహక రించారు. తదుపరి ఉదయం నిర్వహించిన రాత సమీక్షలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంబికా సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ ,అంబికా ప్రసాద్,అంబికా రాజా,వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమ లింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కెవి సత్యనారాయణ,గౌరవాధ్యక్షులు వేణు గోపాల్ నాని,ఉపాధ్యక్షులు ఎం.వి.వి.ఎస్. నాగేశ్వరరావు,వేమా కోటేశ్వరరావు,కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ, ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్య కాంతారావు ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వర రావు (ఎల్వీఆర్) కోశాధికారి కానాల బాల వెంకట రమేష్,మేనేజ్మెంట్ కమిటీ సహాయ కార్యదర్శి డాక్టర్ గుడిపాటి లలితా శర్మ,సహాయ కార్యదర్శి బొప్పన వెంకటరాజా,సభ్యులు బంకా ప్రసాద్,పిలగల కొండలరావు,ఏ పార్వతి రామచంద్రన్,కే హేమంత్ కుమార్,కొమ్మన వెంకట రమణ (కొండబాబు), పెదపాటి రామకృష్ణ ఎం సూర్యనారాయణ యాదవ్ శలా మాణిక్యాలరావు (రాజబాబు) ఎంవి రవీంద్ర,మారం హనుమంతరావు,బంకా పోతురాజు,పి.పురుషోత్తం,ఏ జయలక్ష్మి, అంబికా కుటుంబ సభ్యులు, తదితరులతో పాటు అధిక సంఖ్యలో నగరవాసులు పాల్గొన్నారు.

## నేటి నుండి శివ గుళ్ళకమ్మ తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు



**మండవల్లి, కైకలూరు, మేజర్ న్యూస్ :** మండవల్లి మండలం లోని కొల్లేటి గ్రామమైన ఇంగిలి పాకలంక శివారు శ్రీరామనగర్ గ్రామంలో వేంచేసి ఉన్న శివ గుళ్ళకమ్మ తల్లి ఆలయంలో 22వ తేదీ సోమవారం నుంచి అక్టోబర్ 2 వరకు దసరా ఉత్సవాలు నిర్వహి ంచడం జరు గుతుందని ఆలయ నిర్వా హకులు గజ్జెల వెంకటేశ్వరావు ఆదివారం తెలిపారు.11రోజుల పాటు 11 అలంకారాలలో దర్శనమివ్వనున్న శివ గుళ్ళకమ్మ అమ్మవారు దర్శన మివ్వనున్నారని తెలిపారు. సెప్టెంబర్ 22న బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమి స్తారని తెలిపారు.అక్టోబర్ 2వ తేదీ ఉదయం పూర్ణా హుతితో దసరా ఉత్సవాలు ముగిస్తాయన్నారు. ఉత్సవకమిటి అధ్యక్షులు గజ్జెల గణేష్ ఏర్పాట్లను పర్యవేశిస్తారని తెలిపారు.

## వైఎస్ఆర్సిపి అనుబంధ కమిటీల్లో ముగ్గురికి పార్టీ పదవులు







**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం పట్టణం, మండలానికి చెందిన ముగ్గురు సీనియర్ నాయకులకు రాష్ట్ర వై ఎస్ ఆర్ సిపి లో రాష్ట్ర పదవులు లభించాయి. ఈ మేరకు వారికి రాష్ట్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. రాష్ట్ర వివర్స్‌వింగ్ కార్యదర్శిగా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన రాపోలు భావన ఋషి,పంగిడిగూడెంకు చెందిన కొప్పుల రవి చంద్రారెడ్డి రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శిగా, తాడువాయికి చెందిన కనికళ్ళ ప్రసాద్ రాష్ట్ర బూత్ కమిటీ విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని అన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు,పార్టీ కార్యక్రమాలు అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## అంబేడ్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓసీ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణ

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** రాష్ట్ర అంబేడ్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అభ్యర్థుల నుంచి ఈ నెల 24 నుంచి అక్టోబరు 6 వరకూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుస్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తిరుపతి, విశాఖపట్నం కేంద్రా లుగా శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. యువత కు ఐబీపీఎస్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని అన్నారు.ఆసక్తిగల అభ్య ర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, వీరికి ఆయా జిల్లా కేంద్రాల్లో అక్టోబరు 12న స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని అన్నారు.మరిన్ని వివరాలకు 99496 86306 నంబరులో సంప్రదించాలని అని ఆయన సూచించారు. ఉచిత శిక్షణ ఇవ్వడానికి ఆసక్తిగల సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానించి నట్లు ఆయన వెల్లడించారు.

## ఖజానా ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ఖజానా కార్యాలయము నందు ఎపి-టిఎఎస్ఎ ఏలూరు జిల్లా కార్యవర్గం మొదటి ఈ.సి.సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నూతన కార్యవర్గ అధ్యక్షులు డి.జె.సంపత్ రావు(ఎటిఓ) ఆదివారం తెలిపారు.సమావేశానికి డి.కృష్ణంరాజు అధ్యక్షత వహిం చారు. ఈ సమావేశంలో కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.అనంతరం నూతన జిల్లా కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గం కార్యవర్గ ప్రెసిడెంట్ డి.జె. సంపత్ కుమార్ ఎటిఓ, నూజివీడు, సెక్రటరీ వై. శిరీష్ కుమార్, సీనియర్ అకౌంటెంట్, ఉపాధ్యక్షుడు జి.నాగేంద్ర,ఎస్.టి. ఓ,,ట్రెజరర్ వి.సురేష్, సీనియర్ అకౌంటెంట్,ఏలూరు ఎన్నుకున్నారు.

## ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక





**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీని ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఏఐఎస్ఎఫ్ మం డల కార్యదర్శిగా సారంగి శౌర్య, అధ్యక్షులుగా చీనేని.క్రాంతి చైతన్యను ఎనుకున్నారు.తొమ్మిది మంది సభ్యులతో గల కమిటీని ఎన్ను కున్నారు. మండల కమిటీ సభ్యులుగా ప్రేమచరణ్,బన్నీ,మణికంఠ, మనోజ్, లక్కీ,సాయికుమార్, ముజాయిత్ లను ఎన్నుకున్నారు.

## డాక్టర్ బాబ్జీ కుమారుడు అంజిబాబు మృతి పట్ల పలువురి నివాళులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బాబ్జీ కుమారుడు అంజిబాబు అకాలమరణ ంతో ఆయన భౌతిక కాయాన్ని , వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి,కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత సందర్శించి నివాళులర్పించారు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు,రాష్ట్ర వైసిపి బిసి విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,రాపాక శివకుమార్, రామానుజుల చిన మదు, కుమారి జ్యోతి,లక్ష్మి విమల,హేమలత తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు,

## ఆక్వా ప్రతినిధి,ఉప సర్పంచ్ శ్రీనివాసరాజుకు ధార్మిక సేవా అవార్డు



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:** ప్రముఖ ఆక్వా ప్రతినిధి,పెనుమంట్ర ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజుకు ధార్మిక సేవా అవార్డు లభించింది.తిరుపతి ధ్యాన మహా యజ్ఞం కార్యక్రమ ంలో పిరమిడ్ ధ్యాన ఛానల్ ద్వారా ప్రపంచ శాంతి,సనాతనదర్మం ,ఆధ్యాత్మికం ,మానసిక ఉల్లాసం,వంటి అంశాలపై భక్తులకు అవగాహన కల్పించినందుకు గాను పిరమిడ్ మెడిటే షన్ ఛానల్ అధ్యక్షులు దాట్ల.హనుమంతరాజు ద్వార ఈ అవార్డు అందుకు న్నారు.అవార్డు గ్రహీత శ్రీనివాసరాజును అభినందించిన మాజీ గృహనిర్మాణ శాఖ మంత్రి చెరుకు వాడ.శ్రీరంగనాథ రాజు,ఎంపీపీ కర్రి.వెంకటనారాయణరెడ్డి(వాసు),జడ్పీటీసీ సభ్య లు, గుంటూరి. పెద్దిరాజు, కర్రి.గౌరి సుభాషిణి వేణుబాబు, సర్పంచులు,తాడిపర్తి. ప్రియా ంక ప్రసన్న,గూడూరి. దేవేంద్రుడు, బుర్రా రవికుమార్, మట్టా. కుమారి రాము, కోట.సరో జిని వెంకటేశ్వర రావు,సుంకర.సీతారాం, సువర్ణ రాజు,వైస్ ఎంపీపీ కిరణ్, అనిత, వైస్సా ర్సీపీ నాయకులు పెన్మత్స.విశ్వనాధ రాజు,దినేష్ రాజు,సాయి రాజు,సత్తి, వెంకట రెడ్డి,కర్రి. రామలింగేశ్వరరెడ్డి, సుధీర్ రెడ్డి,విష్ణు కుమార్‌రెడ్డి, దొంగ.దుర్గాప్రసాద్,ప్రవీన్, వెంకటేష్,భరత్ కుమార్,రవి, అభినందనలు అందించారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి







**– ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రకటించాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్:** కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, ధాన్యం క్వింటాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 బోనస్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం శుక్రవారం సుంకర వారి తోట కనకదుర్గమ్మ గుడి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు మండల మహాసభ తలారి జయరాజు అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని పలు రైతుల సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయంలో కష్టపడుతున్న, అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 ప్రకటించాలని కోరారు. రైతు సంఘం ఏలూరు మండల నూతన కమిటీ ఎన్నిక. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు మండల అధ్యక్షులుగా తలారి జయరాజు, మండల కార్యదర్శిగా వాడవల్లి రామారావు, మండల ఉపాధ్యక్షులుగా మానుకొండ సాయిబాబు, మండల సహాయ కార్యదర్శిగా బైరెడ్డి లక్ష్మణరావు,మండల కమిటీ సభ్యులుగా అన్నం రెడ్డి రంగారావు, పైడిపాటి భాస్కరరావు,తలారి జ్యోతి కుమారి,మరో 10 మందితో నూతన కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

## ప్రజాహిత నిర్ణయాల అమలే కూటమి పాలనకు గీటురాయి

**– ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజాహిత నిర్ణయాల అమలే కూటమి ప్రభుత్వ పాలనకు గీటురాయి అని ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. ఏలూరు నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే చంటి కృషిచేస్తున్న ఆయన ఆదివారం కూడా క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించీ, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించీ, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. ఇదేక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రోషన్



**లింగపాలెం,మేజర్ న్యూస్:** చింతలపూడి నుండి విజయవాడ అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరిన శాసనసభ్యులు ఆదివారం సాయంత్రం ధర్మాజీగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధినిర్వహణలో ఉన్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలు ,అందుబాటులో ఉన్న మందులు వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు తీరును ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య సిబ్బంది పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో దాత సహకారంతో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు.

# అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది



**– ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 14వ డివిజన్ గణేష్ కాలనీలో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన సంబర మహోత్సవముల సందర్భంగా ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వేలాది మందికి అన్నప్రసాదం చేయడం ఎంతో పవిత్రమైన కర్తవ్యం అని,దీనివల్ల భక్తి భావనతో పాటు సేవా దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించారు.అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త, సన్ సిటీ అధినేత ఆకుల శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు గూండాల దుర్గారావు, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు ధర్మవరపు భారతమ్మ,కొత్తకోట బుజ్జి, కొత్తకోట రమాదేవి, పరసా రాంకుమార్ (పండు),కొత్తకోట చంద్ర,కర్రా తవిటి రాజు,కాగితాల రాంబాబు,నల్లా గణేష్,ఉప్పాడ శ్రీను, మిర్తిపాటి కిరణ్, సంజీవ్ రాములప్పాడు,మిర్తిపాటి మావుళ్ళు,దుప్పాటి లక్ష్మణ, దుప్పాటి రాము భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా శివాలయానికి పోటెత్తిన భక్తులు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** ఈరోజు ఆదివారం అమావాస్య కావడంతో ఈ మహాలయ అమావాస్య సందర్భంగా తాడేపల్లిగూడెం పెద్ద శివాలయం వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చారు. మహాలయ అమావాస్య ను పురస్కరించుకొని తలస్నానాలు ఆచరించి పితృదేవతలకు పిండాలు, తర్పణాలు వదిలేందుకు భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పురోహితులతో, భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ వాహనాలతో భక్తులతో రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో శివాలయం వీధిలోకి వెళ్లే వాహనాలు, ప్రజలు కొంత ఇబ్బందులు పడ్డారు. సూర్యోదయం నుండే మొదలైన ఈ తర్పణ కార్యక్రమం మధ్యాహ్నం వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతి సంవత్సరం పెద్దలకు తద్దినాలు పెట్టేవారు,అసలు, ఎప్పుడు పెట్టని వారు కూడా ఇటువంటి పర్వదినాల్లో తర్పణాలు అర్పించి,పురోహితులకు స్వయంపాకం ఇవ్వడం ద్వారా పూర్వీకుల అనుగ్రహం వంశాభివృద్ధి కలుగుతుందని పురోహితులు తెలిపారు.

## రాష్ట్ర క్లీనింగ్ ,బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా పల్లి శ్రీను



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామం నుండి అంచలంచలుగా గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిలో ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పార్టీలో అనేక పదవులు నిర్వహించిన పల్లి శ్రీను ను రాష్ట్ర క్లీనింగ్ ,బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆయనకు పదవి రావడానికి కృషి చేసిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు పల్లి శ్రీనుతో పాటు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాటరాయుళ్లపై పోలీసుల దాడి : 9 మంది అరెస్టు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామ శివారులో 9 మంది పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.22 వేలు నగదు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జబీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులుకు జనరల్ నాలెడ్జ్ మెటీరియల్ పంపిణీ



**నూజవిడు,మేజర్ న్యూస్:** మండలంలోని ముద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 6 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులైన దారపురెడ్డి భాస్కరరావు తాను స్వయంగా తయారు చేసిన జనరల్ నాలెడ్జ్ మెటీరియల్ను ఉచితంగా పంపిణీ చేశారు విద్యార్థినీ విద్యార్థులకు దసరా సెలవులు వృధా కాకుండా రోజు కొంచెం విషయపరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఈ మెటీరియల్ దోహదపడుతుందని ఆయన తెలిపారు.ఆంగ్ల ఉపాధ్యాయులు బి.జాన్సన్,గణిత ఉపాధ్యాయులు పాగోలు నాగేంద్రరావు, మాట్లాడుతూ వివిధ ప్రత్యేక సందర్భాల్లో నిర్వహించి క్విజ్ పోటీలకు విద్యార్థులను తయారు చేయడానికి ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ మెటీరియల్ ఉపయోగించు కోవాలని సూచించారు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు కే నవ్య, హిందీ ఉపాధ్యాయురాలు జేపద్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఆత్మహత్యా యత్నం - నేడు అధ్యాపకురాలిగా ఉద్యోగం





– శక్తి టీమ్‌కు సెల్యూట్ చేసిన టీచర్

**ఏలూరు,మేజర్ న్యూస్:**జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో శక్తి దళం సేవలు అనిర్వచనీయం అని చెప్పాలి. పేరులోనే ఉంది శక్తి దళం ఒక మహిళను నిజమైన శక్తిగా తయారు చేసిన ఏలూరు శక్తి టీమ్ పోలీసులకు సెల్యూట్ చెప్పాల్సిందే. పోలీసు శాఖ అందిస్తున్న శక్తి టీం సేవలు వల్ల ఒక యువతి జీవితం ఎలా మలుపు తిరిగిందో తెలుసుకుందాం. పూర్తి వివరాల్లోకి వెళితే సరిగ్గా నాలుగు నెలల క్రితం కుటుంబ సమస్యలతో కలత చెందిన ఒక యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు 112 ద్వారా కంట్రోల్ రూమ్ కి సమాచారం రాగా శక్తి టీం బృందం ,ఉమెన్ కానిస్టేబుల్ సుజాత మహిళ కదలికలను గమనించి,గుర్తించి ఆమెను ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకు వచ్చారు. పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు యువతికి కౌన్సిలింగ్ ఇచ్చి, ఆమె ఆశయ సాధనకు కావలసిన మానసిక స్థైర్యాన్ని,మనో ధైర్యాన్ని కల్పించారు.

ఆ యువతి ఆత్మహత్యాయత్నం ఆలోచన విరమించుకుని,తను ఎందరికో రోల్ మోడల్‌గా నిలిచారు.కొద్ది రోజుల్లోనే ఇటీవల నిర్వహించిన డిఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయురాలిగా ఆమె ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి టీం సభ్యుల సకాలంలో స్పందించి,తనను రక్షించి కౌన్సిలింగ్ ఇవ్వడం వలననే నేను సజీవంగా ఉన్నాను.ఉపాధ్యాయురాలుగా సెలెక్ట్ అయినందుకు ఆనందంగా ఉందని శక్తి టీం సభ్యులకు,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్ సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా గంటా రాహుల్



**భీమవరం / నరసాపురం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులుగంటా సుందర్ కుమార్ తనయుడు రాహుల్ రెచర్డ్స్ నియమితులయ్యారు. శనివారం రాత్రి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ నుండి నియామక పత్రం వచ్చినట్లు రాహుల్ తెలిపారు. భీమవరానికి చెందిన రాహుల్ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరము కృషి చేస్తున్నారు. ఇది గమనించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యదర్శి పదవిలో నియమించింది. ఈసందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్ల పెంపు, హాస్టల్ విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలుజరపటం తదితర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని పూర్తిస్థాయిలో అమలు జరుపుతానని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ నియామకం పట్ల పలువురు అభినందన లు తెలిపారు.

## వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీగా చల్లగుల్ల రవిబాబు



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం కలరాయన గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చల్లగొల్ల రవిబాబు ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీగా నియమించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞుడనని పార్టీ కోసం నిరంతరం కష్టపడతానని తెలియ జేశారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు ,లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు శాంతారావు,జిల్లా పార్టీ ప్రెసిడెంట్ దూలం నాగేశ్వరరావు, కారుమూరు సునీల్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





– జైన్ సమాజ్ ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం** : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒక దానం ద్వారా ముగ్గురి వరకు ప్రాణాలను కాపాడే అవకాశముందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి గుడి వద్ద ఆదివారం జైన్ సమాజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సల సమయంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రక్తహీనతతో బాధపడేవారికి రక్తం ఎంతో అత్యవసరమని, రక్తదానం ద్వారా కొత్త జీవితాన్ని అందించవచ్చునని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రక్తదానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు.అనంతరం రక్తదాన శిబిరంలో జైన్ సమాజ్ నాయకులు 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్,ఎఎంసీ వైస్ చైర్మన్ బండి రమేష్, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, కత్తుల నిలేంద్ర, జైన్ సభ్యులు అల్లు శ్రీనివాస్, సోహన్ రాజ్ జైన్, రమేష్ అగర్వాల్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ శివ రామరాజు, వీరేంద్ర కుమార్ జైన్, ప్రకాష్ జైన్, రాజేష్ జైన్, ప్రమోద్ జైన్, సంజయ్ జైన్, సురేష్ జైన్, మైలాపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల సి.ఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని జగన్నాధపురం గ్రామానికి చెందిన పిడిమి ప్రదీప్ బ్రెయిన్ స్ట్రోక్‌తో గత మూడు నెలలు గా అస్వస్థకు గురై ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను ఆశ్రయించారు. తక్షణం స్పందించిన శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ రూ.5 లక్షల 10 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ ను పిడిమి ప్రదీప్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈసందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పేదల ఆరోగ్య భద్రత కొరకు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, నర్సి సోమేశ్వరరావు, అడపా ప్రసాదు అన్నవరం పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఓజిటి షర్ట్సులు ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం ,మేజర్‌న్యూస్ :** పవర్ స్టార్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన ఓజి చిత్రం గొప్ప విజయం సాధిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ మెగా ఫ్యాన్స్ అధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్ర ఓజీ టి షర్ట్స్ లను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు.ఈనెల25వ తేదీన ఓజి చిత్రం అన్ని భాషల్లో విడుదల కాబోతుందని,పవన్ కళ్యాణ్ చిత్రమంటే అభిమానులకు పండుగ అని,ఈ చిత్రం విజయం సాధించి ఒక మైలురాయిని సాధిస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అభిమానులకు ఓజి టి షర్ట్స్ లను అందించారు. కార్యక్రమంలో పట్టణ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు చల్లా రాము,కొప్పినిడి బాబీ, వలవల ఫణి, కొప్పర్తి కోటి, యాతం స్వామి, యర్రంశెట్టి శ్రీను,రావూరి ప్రసాద్, తోట శేషు, జనసేన నాయకులు పొత్తూరి బాపిరాజు, యిర్రింకి సూర్యారావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొల్లూరి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ మంత్రి తుమ్మల

– వక్క,కోకో పంటల దిగుబడిపై ఆరా



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని లక్ష్మీపురంలో కొల్లూరి రాంబాబు వ్యవసాయ క్షేత్రాన్ని తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుసందర్శించారు. ఆదివారం లక్ష్మీపురంలోని కొల్లూరి వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న వక్క, కోకో ఉద్యాన పంటలు, వాణిజ్య పంటల గురించి వివరాలు తెలుసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో వక్క, కోకో పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్త రకాల పంటలు పండిస్తున్న కొల్లూరి రాంబాబును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కొల్లూరి రాంబాబు, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, దమ్మపేట మాజీ జడ్పీటిసి సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, దమ్మపేట సొసైటీ అధ్యక్షులు రాఘవరావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కుక్కల ధర్మరాజు,చిత్తపురి శేఖర్,దొడ్డ ప్రసాద్, చౌదరిరెడ్డి,కాసాని మంగేశ్వరరావు,మద్దిపాటిప్రసాద్,అడ్వకేట్ గంగరాజు రైతులు పాల్గొన్నారు.